


సూర్య

ప్రతి దినపత్రిక

గుంటూరు పల్నాడు

www.suryaa.com

శుక్రవారం 28 నవంబర్ 2025 - పేజీలు 10


# ఘనంగా భారత జ్యోతి పురస్కార ప్రదానం వేడుక

“ తెనాలి కళల కాణాచి అని సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. ఇష్టపడే పనిని కష్టపడి చేయడం వల్ల నష్టం రాదన్న విషయాన్ని యువత గుర్తుంచుకోవాలన్నారు. కామేశ్వరరావుని ఆదర్శంగా తీసుకోవడం వల్ల సమాజంలో మానవత్వ విలువలు నిలబడతాయని అన్నారు. మన భాష కట్టు, బొట్టు, కన్నతల్లిని, పుట్టినభూమిని ఎన్నడు మర్చిపోకూడదని అన్నారు. అమెరికాలో న్యూక్లియర్ సైంటిస్ట్ గా ఎంతో ధనం సంపాదించుకునే అవకాశం ఉన్న అవన్నీ కాదని పేదలతోనే గడపాలని సొంత గడ్డకు విచ్చేసిన ఆధునిక ఋషి కామేశ్వరరావు అని కొనియాడారు. ”

- సేవా భావంతోనే మానవతా విలువలకు మనుగడ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- భారత జ్యోతి పురస్కారం అర్హుడు పిడికే రావు
- ఉత్తరాంధ్ర వెలుగు దీపం, సేవా శిఖరం, పిడి కామేశ్వరరావు శాసనసభ్యులు బుద్ధ ప్రసాద్
- ప్రాంతీయ అసమానతలతో ప్రజాస్వామ్యానికి విఘాతం భారత జ్యోతి పురస్కార గ్రహీత పిడికే రావు

“ ఉచితాలు ఎప్పుడు అనుచితాలేనని, ఉచితాలు అనర్థాలు తెచ్చి పెడతాయని వ్యక్తులను సోమరులుగా తయారు చేస్తాయని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. పేదలకు ఉచిత వైద్యం, ఉచిత విద్య అందిస్తే సరిపోతుందని, సమాజానికి సంపద సృష్టిలో భాగస్వాములు చేయాలే తప్ప ఉచితాలతో పరిమితం చేయకూడదన్నారు. పిడికె రావు ది ఒక వ్యక్తి విజయం కాదని పల్లె విజయం అని అభివర్ణించారు. పొదుపు సంఘాలకు, బాలబడులకు సృష్టికర్త పిడికె రావేనని, ఆయన బాటలోనే ప్రభుత్వాలు అనుసరించాయని గుర్తు చేశారు. ఆయన రూపాయి పెట్టుబడి తో ఏర్పాటుచేసిన పొదుపు సంఘాలు నేడు రూ. 1980 కోట్ల లావా దేవీలు జరిపే స్థాయికి ఎదిగాయని అన్నారు. ”




తెనాలి, మేజర్ న్యూస్: సేవా భావం ఉంటేనే మానవ విలువలకు మనుగడ ఉంటుందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో తెనాలి ప్రచురణలు, రోటరీ క్లబ్ వైకుంటపురం సంయుక్త ఆధ్వర్యంలో భారత జ్యోతి పురస్కార

వివరాలు 2లో...

## యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావాలి


- దేశం దశ దిశ మార్చ కలిగిన ఏకైక పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీయే
- “ఆప్ “అవిర్భావ దినోత్సవ సభలో డాక్టర్ టి .సేవకుమార్

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా మన దేశం దశ దిశ మార్చగలిగిన ఏకైక పార్టీ -ఆమ్ ఆద్మీ పార్టీయేనని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ అన్నారు. బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2/1 బ్రాడీపేటలోగల ఎస్ హెచ్ ఓ భవనంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ టి .సేవ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క దేశ పౌరుడు దేశంలోని పరిపాలన వ్యవస్థమంచి -చెడులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సంపదలో

వివరాలు 2లో...

## చలికాలం ఈ జాగ్రత్తలు తప్పనిసరి

- డాక్టర్ మోనికబీ జిజిహెచ్ యునాని డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ గుంటూరు



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** చలికాలంలో ఆరోగ్య సమస్యలు దరి చేరకుండా, చలి నుండి శరీరాన్ని కాపాడుకుంటూ, ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోనిక అన్నారు. చలి కాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. చల్లని చలికాలం ఆరోగ్యంపై చాలా ప్రభావాన్ని చూపుతోందన్నారు. శీతాకాలంలో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, వైరల్ జ్వరాలు, ఆస్తమా, చర్మం పొడిబారి పోవడం వంటివి ఎక్కువగా వస్తాయన్నారు. చలికాలంలో తేమ శాతం బాగా తగ్గిపోవడంతో చర్మంలోని తేమ ఇగిరి పోయి, చర్మం పొడిబారి పోతుందన్నారు. పెదవులు, చెంపలు చిట్లిపోవడం, కాళ్లు, చేతులలో పగుళ్లు రావడం, దురద పెట్టడం వంటి సమస్యలు వస్తాయన్నారు. పొడి బారిన చర్మంకు మాయిశ్చరైజర్ క్రీములు, కొబ్బరి నూనె రాయాలన్నారు. దాహం వేసిన, వేయకపోయిన నీరు ఎక్కువగా త్రాగాలన్నారు. చలికాలంలో రక్తనాళాలు, చర్మం ధమనులు సంకోచించి బీపీ పెరిగి గుండెపోటుకు గురి అయ్యే ప్రమాదాలు ఉన్నాయన్నారు. చలికి కీళ్లు బిగిసిపోయి కదలికలు కష్టంగా చేస్తాయని, దాన్ని నివారించేందుకు కీళ్లను తరచూ కదలిస్తుండాలన్నారు. చలికాలం జీర్ణశక్తిమందగిస్తుందని కూరగాయలు, పండ్లు తీసుకుంటూ కొవ్వులు, పాల ఉత్పత్తులు, మాంసం, తక్కువగా తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తులు, ఆస్తమా రోగులు మంచు సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలన్నారు. పిల్లల ఉండటం వల్ల చలి సున్నితంగా మరింతగా వేధిస్తుందని, శరీరాన్ని అలివ్ ఆయిల్, కొబ్బరి నూనెతో మసాజ్ చేయాలన్నారు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలని సూచించారు.



## మంగళగిరిలో అభివృద్ధి పనులకు మంత్రి లోకేష్ శ్రీకారం

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరిలో వివిధ అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళగిరి నగరంలోని రాజీవ్ సెంటర్ లో బిట్ర తులసీరామ్, అందె వీరాంజనేయులు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన సత్యభామ సిల్క్స్ అండ్ హ్యాండ్ లూమ్స్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ కు నిర్వాహకులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. చేనేత చీరలను కొనుగోలు చేసి అందరితో ఫోటోలు దిగారు. అనంతరం నగరంలోని శివాలయం వద్ద రూ.1.72 కోట్లతో ఆధునీకరించిన మోడల్ పబ్లిక్ లైబ్రరీని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. 1986లో ముఖ్యమంత్రి హోదాలో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం పేరుతో మంగళగిరిలో లైబ్రరీకి శంకుస్థాపన చేశారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్ చొరవతో లైబ్రరీని

2లో



## రైతన్న మీకోసం కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

**నకరికల్లు మేజర్ న్యూస్ :** నరసింగపాడు గ్రామంలో మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి శాసనసభ్యులు శ్రీ. కన్నా లక్ష్మీనారాయణ రైతన్న మీకోసం “ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆయన నేరుగా అన్నదాత సుఖీభవబి పీఎం కిసాన్ లబ్ధిదారులతో మాట్లాడటం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ సాగు ఖర్చుల నిమిత్తం రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రెండు

వివరాలు 2లో...

# మంగళగిరిలో అభివృద్ధి పనులకు మంత్రి లోకేష్ శ్రీకారం



మొదటి పేజీ తరువాయి

ఆధునీకరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. లైబ్రరీ ఆధునీకరణకు సీఎస్ఆర్ ఫండ్స్ కింద గుంటూరు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ రూ.90 లక్షలు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్(ఏపీటీఎస్) రూ.42 లక్షలు, నోవో ఇన్సూరెన్స్ బ్రేకింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.30 లక్షలు అందించారు. మోడల్ పబ్లిక్ లైబ్రరీ ప్రారంభోత్సవం సందర్భంగా 1986లో స్వర్గీయ ఎన్టీఆర్ వేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మొక్కను నాటి వారితో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పోరేషన్ ఛైర్మన్ ఎస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంగళగిరి రూరల్ పరిధిలోని ఆత్మకూరు సెంటర్ లో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా ఆత్మకూరు సెంటర్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్, ఎంఎస్ఎస్ విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ వేడుకకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్, కనికళ్ల చిరంజీవి, గ్రామ అధ్యక్షులు తాటి వెంకట్రావు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, మాదాల సునీల, నన్నపనేని నాగేశ్వరరావు, కొమ్మా లవ కుమార్, టి.ఏసు రత్నం, టి.ఏసుదాస్, టి.యేసోబు, టి.పున్నయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంగళగిరి బైపాస్ లోని కొండపనేని టౌన్ షిప్ వద్ద రూ.1.23 కోట్ల వ్యయంతో 0.65 ఎకరాల్లో ప్రభుత్వం నూతనంగా అభివృద్ధి చేసిన కొండపనేని టౌన్ షిప్ పార్క్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ పార్క్ లో అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ప్లాజా, వాకింగ్ ట్రాక్, ఇంటర్నల్ పాత్ వేస్, స్టేజ్, యోగా డెక్, సీనియర్ సిటిజన్ సీటింగ్ ఏరియా, ఔట్ డోర్ జిమ్ ఏరియా, మోడ్రన్ లైటింగ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, లాన్ ఏరియాలను ఏర్పాటుచేశారు. పార్క్ లో వసతులను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అలీంబాషా తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని ఆటోనగర్‌లో మహమ్మద్ అలీ గౌస్, సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన బిస్మిల్లా మటన్ హౌస్ ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, కాపు కార్పోరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ, రూరల్ అధ్యక్షులు పడవల మహేష్, పల్లబోతుల శ్రీనివాసరావు టీడీపీ నాయకులు అక్రమ్, రియాజ్, ఎండీ ఇబ్రహీం, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయసత్య పాల్గొన్నారు.

# నేషనల్ లా డే సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేత



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నేషనల్ లా డే కాన్స్టిట్యూషనల్ డే సందర్భంగా జిల్లా కోర్టు నందు గురువారం భారీ ఎత్తున ఉత్సవం జరిగింది. అందులో భాగంగా జిల్లా జడ్జి, డీఎల్ ఎస్ ఎ చైర్మన్ కళ్యాణ చక్రవర్తి, డీఎల్ ఎస్ ఎ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి జియాయుద్దీన్ లాడే గురించి ప్రసంగించారు. ఆ సందర్భంగా ఎస్సై రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఇందుమూలంగా ఏసీ లా కాలేజ్ ప్రిన్సిపాల్ గురవయ్య వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కళాశాల విద్యార్థులను ఎస్సై రైటింగ్ కాంపిటేషన్లో పాల్గొనేలా ప్రోత్సహించారు. ఈ కాంపిటీషన్లో ముగ్గురు విద్యార్థులు హెమేష్ కుమార్, హిమబిందు, రంగ లక్ష్మి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులు సాధించడం జరిగింది. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ , సెషన్స్ జడ్జి కళ్యాణ్ చక్రవర్తి డీఎల్ ఎస్ ఎ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి జియాయుద్దీన్ సదరు విజేతలకు బహుమతులు అందించారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

మొదటి పేజీ తరువాయి

విడతలగా 14 వేల రూపాయలు రైతుల యొక్క ఖాతాలో జమ చేయటం జరిగిందన్నారు. నర్సింగ్ పాడు గ్రామంలో రైతు సేవా కేంద్రాల ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించడం జరిగిందని పల్నాడు జిల్లాలో మొదటిగా నకరికల్లు మండలంలోని నరసింగపాడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులకు తెలియపరిచారు. కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మకం జరిపిన ధాన్యముకు 24 గంటల్లో రైతుల యొక్క ఖాతాలో నగదు జమ చేయటం జరుగుతుందన్నారు. అంతేగాక రైతులకు హమాలీ చార్జీలు, గోతాలు ట్రాన్స్పోర్ట్ చార్జీలు ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. ధాన్యం ఒక క్వింటాళ్లు గ్రేడ్ ఏ రకము రూ.2389/- రూపాయలు, ఒక బస్తా (75kgs) దాన్యం ఖరీదు రూ. 1792 /- సాధారణ రకం దాన్యం 1 క్వింటాల్ రూ.2369/- ఒక బస్తా (75kgs) ధాన్యం రూ 1777 /- అని రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై నారద ముని మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా 286 రైతు సేవ కేంద్రాలను 102 క్లస్టర్ లుగా చేయటం జరిగింది అన్నారు. ధాన్యం కొనుగోలు నాణ్యత ప్రమాణాలకు లోబడి మరియు తేమశాతం 17 ఉండాలని రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జి డి సి ఎం ఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ రైతులు మధ్యధరాలను నమ్మి మోసపోవద్దని దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే రైతులు ధాన్యాన్ని అమ్మాలని రైతులకు తెలియపరిచారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు, డిఆర్డిఏ పిడి శ్రీమతి ఝాన్సీ, ఏ డి ఏ పిడుగురాళ్ల శ్రీకృష్ణదేవరాయలు జి డి సి ఎం ఎస్ బి ఎం హరి గోపాల్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ సెక్రెటరీ నాగోతు శౌరయ్య , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేల్పుల ఆవుల రాజు సాగి శ్రీనివాసరావు పూజల వెంకట కోటయ్య ఎంపీడీవో బండి కాసయ్య ఎమ్మార్వో కే పుల్లారావు మండల వ్యవసాయ అధికారి కే దేవదాస్ పాల్గొన్నారు

# యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావాలి



మొదటి పేజీ తరువాయి

దేశం దశ దిశ మార్చ కలిగిన ఏకైక పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీయే అంత వ్యత్యాసం హింసాత్మక నేరాలకు, దేశంలో అస్థిరతకు దారితీస్తాయన్నారు. 2012లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భవించిందని, విజ్ఞులైన ఢిల్లీ ప్రజల సహకారంతో ఢిల్లీలో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం పంజాబ్ రాష్ట్రంలో అధికారంలో ఉందని, గుజరాత్ లో ఐదుగురు ఎమ్మెల్యేలను, గోవాలో ఇద్దరు ఎమ్మెల్యేలను, జమ్మూ అండ్ కాశ్మీర్ లో ఒక ఎమ్మెల్యేను, పార్లమెంటులో 11 మంది ఎంపీలను కలిగి ఉందన్నారు. కొద్ది కాలంలోనే "గుర్తింపు పొందిన జాతీయ పార్టీ"గా ఆమ్ ఆద్మీ పార్టీ అర్హత పొందిందన్నారు. దేశానికి ,రాష్ట్రానికి ఆమ్ ఆద్మీ పార్టీయే ఆశాజ్యోతి అని డాక్టర్ సేవ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని అధికారపార్టీలు "ఆప్ నేతలను" ఎన్ని తప్పుడు కేసులలో ఇరికించనా చివరకు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారన్నారు. యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆప్ తరపున పోటీ చేయాలనుకునే నిజాయితీపరులైన వారు తమ కార్యాలయంలో సంప్రదించవచ్చునన్నారు. సభలో పాల్గొన్న సామాజిక సేవకులు వి. సదాశివరావు మాట్లాడుతూ దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ నిర్మాణం కై ప్రజలు ఆలోచించాలన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ వంటి ప్రజాసేవే లక్ష్యంగా వచ్చిన పార్టీలను అక్కున చేర్చుకోవలసిన అవసరం నేడు ఎంతో ఉందన్నారు. ఆప్ సీనియర్ నాయకులు కందిమళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ ఢిల్లీ, పంజాబ్ లలో పరిపాలన చూసిన ప్రజల ఆప్ ను ఆదరించాలన్నారు. ఆప్ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ ఆర్. నరసింహారావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఆప్ సిద్ధంగా ఉందన్నారు. సభలో ఉగ్గం సాంబశివరావు, రమణబాబు, శ్రీనివాసరెడ్డి, పి. నిర్మలరాణి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత జ్యోతి పురస్కార ప్రదానం వేడుక



మొదటి పేజీ తరువాయి

ప్రధాన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పేదల జీవితాలలో వెలుగు నింపాలన్న సేవా దృక్పథంతో శోధన సంస్థ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవా శిఖరం, ఉత్తరాంధ్ర వెలుగు దీపం పెమ్మరాజు దుర్గా కామేశ్వరరావుకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా భారత జ్యోతి పురస్కారాన్ని అందజేశారు. వెంకయ్య నాయుడుకు తెనాలి ప్రచురణలు, పురస్కార ఆహ్వాన కమిటీ, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. పురస్కార గ్రహీత పిడికె రావు జీవిత విశేషాల పై సభ నిర్వాహకులు తీసిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. శోధన సంస్థ సభ్యులు ఆలపించిన పలు సామాజిక స్పృహ కలిగించే గీతాలు అందర్నీ ఆలోచింపజేశాయి. అనంతరం కూచిపూడి నృత్య కళాకారిణి రంగనాయకమ్మ శిష్య బృందం చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలతో నష్టమే తప్ప లాభం లేదన్నారు. అందరూ తెలుగు భాషకు ప్రాధాన్యత నివ్వాలని ఆయన కోరారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన రామోజీరావు జయంతి సభలో తెలుగులోనే పరిపాలన చేయాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డిని కోరినట్లు ఆయన గుర్తు చేశారు. పెత్తందారుల చేతిలో నుండి వేల ఎకరాలు విడిపించి పేదలకు ఇవ్వటంలో, రిక్షా కార్మికులకు రిక్షా కార్మికుల కాలనీ నిర్మాణం చేయడంలో ఆసియాలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. సొంత ఆస్తిని సైతం అమ్మి పేదలకు ఇచ్చిన పిడికె రావును ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ సాధికారికతతోనే నగర సాధికారత సాధ్యమని కర్మయోగి పిడి కామేశ్వరరావు నిరూపించారని అన్నారు. శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష, తెలుగు నేలపై ఉన్న ప్రేమ తో పిడికె రావు అమెరికా నుండి తిరిగి పల్లె గ్రామమైన చీపురుపల్లి కి వచ్చారని, ఎంతో చరిత్ర కలిగిన, సాహిత్య రంగానికి సాంస్కృతిక రంగానికి ఎంతో పేరుగాంచిన తెనాలిలో తెనాలి ప్రచురణల ద్వారా వీడికే రావును సన్మానించుకోవటం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో తెనాలి ప్రచురణలు ద్వారా పెమ్మ రాజు దుర్గా కామేశ్వరరావు వంటి వారిని కలుసుకోవటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు అని చెప్పారు. పురస్కార గ్రహీత పెమ్మ రాజు దుర్గ కామేశ్వరరావు మాట్లాడుతూ తెనాలిలో మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదగా భారత జ్యోతి పురస్కారాన్నీ అందుకోవటం సంతోష కరంగా ఉందని అన్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సమయంలో నల్లజాతీయులకు తెల్ల జాతులకు మధ్య ఏర్పడిన ఘర్షణ సందర్భంగా ఏర్పడిన పరిణామాలు తనకు జన్మభూమి గురించి ఆలోచన రేకెత్తించాయని అన్నారు. నేను నివసిస్తున్న పరాయి దేశంలో ఇటువంటి పరిస్థితులు ఉంటే, సొంత భూమి పరిస్థితి ఎలా ఉందో అన్న ఆలోచనతో భారతదేశానికి తిరిగి వచ్చేసినట్టు ఆయన చెప్పారు. అభివృద్ధికి దూరంగా ఉన్నా గరివిడి, చీపురుపల్లి ప్రాంతాలను ఎంచుకొని ఆ ప్రాంతంలో పేదల మధ్య వారి అభ్యున్నతికి కృషి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగినట్లు చెప్పారు. 1921 వ సంవత్సరంలో బ్రిటిష్ వారూ ఇచ్చిన భూములను ఎల్లను కొందరు అన్యాక్రాంతం చేశారని, వారి నుండి ఆ భూములను తిరిగి ఇప్పించేందుకు చట్టబద్ధంగా ఎన్నో పోరాటాలు చేయాల్సి వచ్చిందని అన్నారు. ఆ క్రమంలో ఎన్నో ఇబ్బందులు కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది అన్న విషయాన్ని గుర్తు చేశారు. రిక్షా కార్మికుల కోసం రిక్షా కాలనీ నిర్మించి ఆనాడు స్వాతంత్ర సమరయోధులు వావిలాల గోపాలకృష్ణయ్య చేతుల మీదగా ప్రారంభోత్సవం చేసినట్లు చెప్పారు. ఆయా గ్రామాలలో పల్లెలలో బాలబడును ఏర్పాటు చేసి పుస్తకాలు పలకలతో పనిలేని విద్యను వారికి నేర్పించడం జరిగిందని, ఆటలతో పాటలతో సాగే ఈ విద్యను గ్రామీణ ప్రజలు తేలికగా నేర్చుకుంటారని అన్నారు. నేడు సమాజంలో ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్లుగా పరిగణిస్తున్నారని, విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యం పటిష్టం కావాలంటే కులం ,మతం ప్రాంతీయ, అసమానతలు లేని సమాజం అవసరమని ఆయన అన్నారు. యువత సామాజిక సేవకు ముందుకు రావాలని అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త రచయిత ఓలేటి పార్వతీశం, హైకోర్టు న్యాయవాది ఇంద్రనీల్, ఆహ్వాన కమిటీ సభ్యులు సురేష్, నల్లూరి వెంకటేశ్వరరావు, రాజు, సోమయ్య, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం, డబల్ హార్స్ అధినేత మునగాల శ్యాంప్రసాద్, పలువురు పట్టణ ప్రముఖులు, అభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సహకార రంగ పాలకవర్గాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి



**తెనాలి, మేజర్ న్యూస్:** దాదాపు దశాబ్ద కాలముగా,సహకార రంగ పాలకవర్గాల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు ఉన్న 50 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పాలకవర్గ కమిటీలు నియమించడం సరికాదని ఏపీ ముస్లిమ్ యునైటెడ్ ఫ్రంట్ గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ షేక్ ఖలీల్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల సభలలో ప్రస్తుతం ఉన్న 24 శాతం రిజర్వేషన్లను పెంచి 34 శాతం అధికారంలోకి వస్తే ఇస్తామని తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. 2009 గ్రేటర్ హైదరాబాద్ (బల్దియా) నగరపాలక ఎన్నికల నుండి రాజకీయంగా (బిసి- ఈ) లుగా ఉన్న ముస్లింలు బిసి రిజర్వ్ స్థానాల నుండి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కలిగింది. చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని జాతీయస్థాయిలో బీసీ వర్గానికి చెందిన అనేకమంది జాతీయ నాయకులు కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నా ఇప్పటికీ ఆ డిమాండ్ నెరవేర లేదన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 2033 నుండి అమల్లోకి వచ్చే మహిళ రిజర్వేషన్ల లో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలని పార్లమెంటు ఉభయసభల్లో బీసీ నాయకులు గళమెత్తిన, అందుకు అధికార పక్షం అంగీకరించలేదన్నారు. రాజకీయ రిజర్వేషన్లలలో ఆంధ్రప్రదేశ్ సహకార రంగ పాలకవర్గాల్లో, స్థానిక సభలలో బీసీ కేటగిరి లో అర్హులుగా ఉన్నముస్లింలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం సహకార రంగ పాలకవర్గాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, మహిళలకు ఉన్న రిజర్వేషన్లు అమలు పరుస్తూ పాలకవర్గాలు నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ముస్లిం సంఘాలు సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాజకీయ రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యతను కాపాడేందుకు చేపట్టిన కార్యక్రమాలలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు.



## ఘనంగా హనుమాన్ చాలీసా వ్రతం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** గ్రామానికి చెందిన పర్వతనేని చంద్రమోహన్ పర్వతనేని శాంత కుమారి స్వగృహములో ఘనంగా హనుమాన్ చాలీసా వ్రతం నిర్వహించారు. హనుమాన్ చాలీసా వ్రతం సందర్భంగా హనుమాన్ చాలీసా భక్తి పాటలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు మహిళలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేడే జాబ్ మేళా

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** మచిలీపట్నంలోని హిందూ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు దేశం పార్టీ నాయకులు తెలిపారు .మెప్మా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని నేడే జరిగే జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు.

## స్వల్పంగా పెరిగిన పసుపు ధరలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మార్కెట్ యార్డ్‌లో పసుపు ధరలు స్వల్పంగా పెరగ డంతో రానున్న రోజుల్లో మరింతగా ధరలు పెరుగుతాయనే ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నారు. గురువారం సరుకు 12,000 పైచిలుకు పలకడం. కాయ కూడా అదే రీతిలో ధర పెరగడంతో రానున్న రోజుల్లో పసుపు ధరలు ఊపొందుకుంటాయని రైతుల నుంచి విన వస్తుంది.

## గురజాల పాతపాటేశ్వరి అమ్మవారి తిరుణాల ఎప్పుడంటే..?



**గురజాల మేజర్ న్యూస్:** గురజాల లోని పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఈనెల 30 నుంచి డిసెంబర్ 5 వరకు 427 వ తిరునాలా సిడిమాను ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి ప్రధానంగా డిసెంబర్ 4న భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి కి పొంగల్ లో సమర్పిస్తారని ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి తెలిపారు అదేరోజున సిడిమాను ఉత్సవం సాయంత్రం నిర్వహిస్తారు



## సంకల్ప్- 2025
# గోడ ప్రతుల ఆవిష్కరణ

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు శివారు కళ్లం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక మరియు మేనేజ్మెంట్ సదస్సు ( సంకల్ప్- 2025 ) గోడ ప్రతుల ఆవిష్కరణ ను కళాశాల చైర్మన్ కళ్లం మోహన్ రెడ్డి గురువారం చేసారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ యం ఉమా శంకర రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మా ఇంజనీరింగ్ కళాశాల లో జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక మరియు మేనేజ్మెంట్ సదస్సు (సంకల్ప్-2025) ను నిర్వహిస్తామని మరియు ఈ సంవత్సరం డిసెంబర్ 19 మురియు 20 వ తేదీ లలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంకల్ప్-2025 కార్యక్రమంలో పెద్ద ఎత్తున రాష్ట్ర మరియ జాతీయ స్థాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని వారి సాంకేతిక, మేనేజ్మెంట్ విభాగాలలో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించ డం ద్వారా పెద్ద ఎత్తున పారితోషికాలు అందుకోవడం జరుగుతుంది కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎస్ బి రెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని ప్రారంభ సూచికంగా కళాశాల కు చెందిన వివిధ శాఖల అధిపతులు, మరియు కళ్లం భరద్వాజ, సంకల్ప్-2025 నిర్వహణ సంచాలకులు డా!! హనుమంత్ ప్రసాద్ మరియు కళాశాల డీన్- ఉపాధి కల్పన విభాగం డా! పీ ఎల్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం
# నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన జోగేంద్ర, మాజీ సొసైటీ చైర్మన్ అంచె మారుతి వరప్రసాద్





**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ని దుగ్గిరాల గ్రామానికి చెందిన కొంగర జోగేంద్ర కలుసుకున్నారు. వెంకయ్య నాయుడు తెనాలి వచ్చిన సందర్భంగా దుగ్గిరాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంగర జోగేందర్ ప్రసాద్ కలసి కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** ఈమని గ్రామమునకు చెందిన మాజీ సొసైటీ చైర్మన్ అంచె మారుతి వరప్రసాద్, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ని కలుసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వెంకయ్య నాయుడు తెనాలి వచ్చిన సందర్భంగా పుష్పగుచ్చం అందించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు అండగా నిలిచిన.. యువనాయకులు యరపతినేని నిఖిల్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** ప్రతీ ఒక్కరికి ఆధార్ కార్డు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది .దీనిలో భాగంగా పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధార్ కేంద్రం వద్దకు తల్లిదండ్రులు లేని 25 మంది నిరుపేద విద్యార్థులు వచ్చారు. ఆధార్ కావాలి అంటే బర్త్ సర్టిఫికెట్ ఉండాలి. బర్త్ సర్టిఫికెట్ తీసుకుని ఆధార్ తీసుకోవాలి అంటే ఒక్కొక్క విద్యార్థికి రూ 3500/- ఖర్చు అవుతుంది. అయితే లెనిన్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు తల్లిదండ్రులు లేని 25 మంది నిరుపేద విద్యార్థులకు బర్త్ సిర్టిఫికెట్ లేని కారణంగా ఆధార్ కార్డు ఇవ్వటానికి నిరాకరించటంతో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, మైనార్టీ నాయకులు మస్తాన్ వలి ఈ విషయాన్ని యువనాయకులు యరపతినేని నిఖిల్ దృష్టికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, అప్పటికప్పుడు స్థానిక తహసిల్దారు మధుబాబు తో మాట్లాడి తల్లిదండ్రులు లేని 25 మంది నిరుపేద విద్యార్థులకు బర్త్ సిర్టిఫికెట్ లు ఉచితంగా ఏర్పాటు చేసి ఆధార్ వచ్చేలా చేసినందుకు యువనాయకులు యరపతినేని నిఖిల్ కి కృతజ్ఞతలు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పిల్లి చెన్నారవు, సీనియర్ నాయకులు మల్లెల ఆదినారాయణ,మైనార్టీ నాయకులు మస్తాన్ వలి, 32వ వార్డు అధ్యక్షులు పఠాన్ ఖాశీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆట పాటల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థు నులు


**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థు నులు చదువుతోపాటు ఆటపాటల్లో పాల్గొంటున్నారు. పాఠశాల లో డాన్స్ టీచర్ ఆధ్వర్యంలో విద్యార్థు నులకు ఆటలు పాటలు నేర్పిస్తున్నారనీ చదువుతోపాటు ఆటపాటలు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థు నుల తల్లిదండ్రులు అంటున్నారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన అవసరం




**తెనాలి, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సైబర్ క్రైమ్ సీఐ నిషార్ భాషా పేర్కొన్నారు. స్థానిక జె యం జె మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సైబర్ నేరాల పై అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా సైబర్ క్రైమ్ సీఐ నిషార్ భాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందించాలన్నారు. అదే విధంగా ఇందుకు నిర్దేశించిన వెబ్ సైట్ www.cybercrime.gov.in సందర్శించవచ్చున్నారు. సైబర్ నేరాలపట్ల అందరిలో అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ సైబర్ నేరాల తీరును వివరిస్తూ, వాటి పట్ల ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. ఫోన్లలో ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగూల్ పే, ఫోన్ పే, కేవైసిలను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించారన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఆన్ లైన్ మోసాలు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్గి ప్రజలకు వివరించాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్ సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సెల్ ఫోన్లో వచ్చే లోన్ యాప్ ల జోలికి పోవద్దని ఆయన సూచించారు. హెడ్ కానిస్టేబుల్ రాజ్ కిషోర్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు లోనైన బాధితులు వెంటనే పోలీస్ వారికి సంబంధిత వివరాలు అందిస్తే సంబంధిత ఖాతాలను బ్లాక్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా పోలీస్ అధికారులమని మీపై డ్రగ్స్ కేసు నమోదైయిందని, అసాంఘీక శక్తులతో సంబంధాల ఉన్నాయని ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే సంబంధిత సమాచారం పోలీసులకు అందించాలన్నారు. మీషో, ఫ్లిఫ్కార్ట్, షాప్సీ, అమోజన్ లాంటి యాప్ లద్వారా కూడా మోసాలు జరుగుతున్నాయి అందరూ అప్రమత్తంగా ఉండాలభారీ. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్సి స్టర్ శాంత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ రోజ్లిన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దాసరి విజయలక్ష్మీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ కె అరుణ సుజాత తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గంగా భ్రమరాంబ అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట మహెూత్సవం

**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామంలోని శ్రీ గంగాభ్రమరాంబా సమేత శ్రీ చంద్రశేఖరస్వామి స్వామి వారి దేవస్థానంలో శ్రీ భ్రమరాంబా అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టా మహెూత్సవ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ ఆయన ధర్మపత్ని జ్యోతిర్మయిలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్థానిక శాసనసభ్యుల వారిని పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామి వారి శేష వస్త్రాలను బహుకరించారు కార్యక్రమంలో పెద్దకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ స్కూల్ ఆవరణలో కబడ్డీ పోటీలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పట్టణంలో ని బస్టాండ్ ఎదురుగా ఉన్న సెయింట్ ఆన్స్ స్కూల్ ఆవరణలో గురువారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. పల్నాడు ప్రాంతంలో ప్రఖ్యాతిగాంచిన ఆర్ సి ఎం స్కూల్ ఆవరణలో కబడ్డీ పోటీలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఫైనల్స్ పోటీలు జానపాడు ఆక్స్ఫర్డ్, సెయింట్ ఆన్స్, పిడుగురాళ్ల మధ్య రసవత్తరంగా పోటాపోటీగా ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ ఫైనల్ పోటీలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. విద్యార్థులు తమ పాఠశాల జట్లకు మద్దతుగా నిలవడంతో మరింత రసవత్తరంగా పోటీలు జరిగాయి. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ పద్మజ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిస్టర్ మేరీ పద్మజ మాట్లాడుతూ.. ఈ కబడ్డీ పోటీలు నిర్వహణకు ముఖ్య కారణం ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరిక, ధృఢత్వానికి క్రీడలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉంటేనే విద్యాబుద్ధులు మెరుగుగా ఉంటాయని ఆమె అన్నారు. బాలుర కబడ్డీ పోటీలలో మొదటి స్థానం ఆక్స్ఫర్డ్, రెండవ స్థానం సెంటాన్స్, మూడవ స్థానం నెమలిపురి జడ్ పి హై స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. బాలికల విభాగంలో మొదటి స్థానం నెమలిపురి, రెండవ స్థానం గీతిక, మూడవ స్థానం స్కాలర్స్ స్కూల్స్ నిలిచాయి. ఈ కార్యక్రమంలో పోటీలను స్కాలర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆవుల జనార్ధన్ రావు, గీతం స్కూల్ ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పిడి.డానియల్, పిడిఎం నాగేంద్రబాబ, పిడి రామ్,పిడి సాంబశివరావు, పిడి రామారావు, పిడి అజయ్, పిడి ప్రేమ్ కుమార్ తదితరులు పోటీలను పర్యవేక్షించారు.



# రైతులను రారాజులు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్సీ ఆలపాటి**

**తెనాలి, మేజర్ న్యూస్ :** రైతు శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని కొలకలూరు, గుడివాడ గ్రామంలో గ్రామాల్లో గురువారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ పలు పథకాలు తో పాటు సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన ఐదు విధానాలను ప్రతి రైతు వద్దకు తీసుకెళ్లే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ వారం రోజులు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సిబ్బంది మండలం లోని అన్ని గ్రామాల్లోని ప్రతి రైతును ప్రత్యక్షంగా కలిసి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నీటి భద్రత, డిజిటల్ వ్యవసాయం, ఆధునిక సాంకేతికత, సమగ్ర మార్కెటింగ్, పంటల లాభదాయకతపై రైతులకు వివరించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.విజయ్ బాబు, మండల వ్యవసాయాధికారి కె. సుధీర్ బాబు, కూటమి పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రబీలో సాగుపై అవగాహన సదస్సు

**తెనాలి, మేజర్ :** మండల పరిధిలోని కొలకలూరు గ్రామంలో ఆత్మ గుంటూరు వారి ఆధ్వర్యంలో రబి పంటల సాగు పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లాం ఫాం కు చెందిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ రత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో వేసే పంటలైె జొన్న, మొక్కజొన్న. మినుము, పెసర పంటలకు సంబంధించిన విత్తనము కొనుగోలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. రబీలో రబీ లో వేసిన పంటలలో వచ్చే తెగుళ్లు, పురుగులు వాటివలన వచ్చే నష్టాలు, నివారణ చర్యలను వివరించారు. ఎరువుల వాడకం వ్యవసాయ అధికారుల సిఫారు మేరకు వినియోగించాలన్నారు.




కార్యక్రమంలో తెనాలి సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు, తెనాలి మండల వ్యవసాయ అధికారి కే సుధీర్ బాబు, వ్యవసాయ విస్తరణాధికారి మురళి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** భారతీయ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం ప్రధాన మూలాధారమని, యువత రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుందని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 26 న, భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన వేడుకలు గురువారం నాడు ముగిసాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన పెంపొందిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాజ్యాంగ ప్రాధాన్యం, పౌరుల హక్కులు%-%బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ అనే అంశాలపై వక్తృత్వం, వ్యాసరచనం, పోస్టర్ ప్రదర్శనల పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు, సర్టిఫికెట్ లను అందజేశారు. తొలుత ఈ కార్యకమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు డా.బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజ్యాంగ ప్రమాణం చదివి, దేశ సేవలో తమ పాత్రను నిబద్ధతతో నిర్వర్తించేలా ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం మన దేశ ఐక్యత%-%అఖండతకు పునాదని, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి పౌరుడు కాపాడాలని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్



ఆర్%డ%డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల యెన్ ఎస్ ఎస్ యూనిట్స్ కో-ఆర్డినేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు

-భవిష్యత్ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి
-అందరూ రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి
- మెరుగైన సమాజం కోసం నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉంది
- మంగళగిరిలో నూర్ మస్జీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్





**మంగళగిరి, మేజర్ న్యూస్:** మతం ఏదైనా మానవత్వం ముఖ్యమని, భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆర్టీసీ డిపో వద్ద పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన నూర్ మస్జీద్ ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు దక్కింది. నాకున్న అవకాశాల మేరకు సేవ చేస్తున్నా. సీఎం చంద్రబాబునాయుడు గారికి రాష్ట్రానికి సేవ చేసే అవకాశం దక్కింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు. కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించాలి. సమాజంలో ఇంకా పేదరికం ఉంది. పేదరికంలో ఉన్నవారిని అందులో నుంచి బయటకు తీసుకురావాలి.

**భవిష్యత్ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి**

ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, పట్టుదల చాలా అవసరం. 2019లో దేవుడు నాకు పరీక్ష పెట్టాడు. నన్ను అనేక మంది ఎగతాళి చేశారు. అదే దేవుడు నాకు శక్తి కూడా ఇచ్చాడు. క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేస్తే విజయం దక్కుతుంది. మనందరికీ దేవుడు శక్తి ఇచ్చాడు. దానిని వినియోగించుకోవాలి. కష్టాలు అందరికీ ఉంటాయి. వాటిని అధిగమించాలి. అందరూ రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి. కాలం మారింది. అందరూ చదువుకోవాలి. భవిష్యత్ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి.

**మెరుగైన సమాజం కోసం నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉంది**

2047 నాటికి దేశాన్ని అగ్రపథాన నిలిపేందుకు ప్రధాని మోదీ గారు కృషిచేస్తున్నారు. మెరుగైన సమాజం కోసం నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉంది. మహిళలను గౌరవించాలి. దేవుడు నాపై పవిత్ర బాధ్యత పెట్టాడు. దానిని నెరవేర్చాల్సిన అవసరం ఉంది. మన మధ్య చిచ్చుపెట్టేందుకు చాలా మంది ప్రయత్నిస్తారు. ప్రశాంతంగా ఉండాలి. బాగా పనిచేశారని ప్రజలు గుర్తించినప్పుడు నాకు కొండంత బలం. అందరికీ అండగా ఉంటా. కలిసికట్టుగా పనిచేద్దామని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు హాజీ షేక్ నాగుల్ మీరా, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, మసీదు కమిటీ సభ్యులు షేక్ మహమ్మద్ జానీ, మహమ్మద్ ఫిరోజ్, షేక్ సౌఖత్ అలీ, షాహిద్ అలీ, జాఫర్, నజీర్, ఆసిఫ్, అబ్దుల్లా కుట్టి, పలువురు స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతన్న సేవలో కార్యక్రమంతో రైతులకు అవగాహన

- జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గురువారం రైతన్న సేవలో .. మన మంచి ప్రభుత్వం కార్యక్రమాలు జిల్లాలోని 209 రైతు సేవా కేంద్రాల పరిధిలో కొనసాగాయి. శాసన మండల సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో జరిగిన రైతన్న సేవలో ... మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో రైతుల ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అందించిన లబ్ధిని వివరించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలు. విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు అందిస్తున్న సహాయ సహకారాలు తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి పెదనందిపాడు మండలం వరగాని గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో జరిగిన రైతన్న సేవలో.. మన మంచి ప్రభుత్వం కార్యక్రమం పాల్గొన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ సూత్రాల గురించి వివరించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ ఉద్యాన, పశుసంవర్ధక శాఖ అధికారులతో పాటు ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు వివిధ గ్రామాల్లో పాల్గొని రైతు కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం సాధించేందుకు చేపట్టాల్సిన సాగు యాజమాన్య పద్ధతులు, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంట ఉత్పత్తులు సాగుపై రైతులకు సలహాలు సూచనలు అందించారు.



# పల్లెగుంత గ్రామంలో రైతన్న మీకోసం

**గురజాల మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈరోజు 27-11-2025 గురజాల మండలం పల్లెగుంత గ్రామంలో రైతన్న! మీకోసం అనే కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ కుడికాలువ కమిటీ చైర్మన్ పులుకురీ కాంతారావు గారు గురజాల మండల కన్వీనర్ జిమ్మి గుంపుల లక్ష్మీనారాయణ పల్లెగుంత గ్రామ కూటమి నాయకులు కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి, రైతులకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ సూత్రాల గురించి వివరించడం జరిగినది.

# ఏఎన్ఎంలకు కేవలం వైద్య ఆరోగ్య శాఖ విధులే అప్పగించాలి

- ఏపీఎన్ జీఓ సిటీ అధ్యక్షులు ఎస్ పి ఎస్ సూరి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఇటీవల నూతనంగా ఎన్నికైన ఏపీఎన్జీజీవో అసోసియేషన్ గుంటూరు సిటీ యూనిట్ కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక ఎన్జీవో హోం నందు జరిగినది. సిటీ అధ్యక్షులు ఎస్ పి ఎస్ సూరి అధ్యక్షత వహించిన ఈ సమావేశం నందు ముందుగా 20 ఈసీ సభ్యుల కోఆప్షన్ ఎన్నిక జరిగినది. కార్యదర్శి సిహెచ్ కళ్యాణ్ కుమార్ ప్రవేశపెట్టిన ఎజెండా తీర్మానాలపై చర్చ జరిగినది. ప్రధానంగా గ్రామ వార్డు సచివాలయాల ఏఎన్ఎంలకు కేవలం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన విధులను మాత్రమే అప్ప చెప్పే విధంగా జిల్లా రాష్ట్ర సంఘ నాయకత్వాల ద్వారా గ్రామ వార్డు సచివాలయాల శాఖ నుండి ఉత్తర్వులు ఇప్పించే విధంగా ముందుకెళ్లాలని తీర్మానించినారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా ఏపీ ఎన్జీజీవో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి ఆరాధ్యుల శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్ హాజరై నూతన అధ్యక్ష కార్యదర్శులను సన్మానించినారు. ఘంటసాల శ్రీనివాసరావు నూతన కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు తెలిపి, ఉద్యోగ సమస్యల పరిష్కారానికి, మన హక్కుల సాధనకై పోరాటపటిమతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చినారు. ఈ సమావేశం నందు జిల్లా కార్యవర్గ సభ్యులు, పలువురు ఉద్యోగులు హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించినారు.



# రాయపూడిలో బ్యాంకుల శంకుస్థాపన వేదికను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** తుళ్లూరు మండలం రాయపూడిలో బ్యాంకుల కార్యాలయాలకు శుక్రవారం జరగనున్న శంకుస్థాపన కార్యక్రమ వేదికను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, నాబార్డ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడిబిఐ, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, న్యూ ఇండియా ఎష్యురెన్స్ కంపెనీ లిమిటెడ్ సంస్థలు కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయి. ఈ సంస్థల వల్ల 6576 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. బ్యాంకులు 1334 కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి


- పూర్వ విద్యార్థులు పేద వర్గాల విద్యాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయం
- ఎంఈఓ సుధారాణి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల, విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముప్పాళ్ల మండల విద్యాధికారి సుధారాణి అన్నారు. గురువారం మండలంలోని మాదల ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పుస్తకాలు, పెన్నుల పంపిణీ కార్యక్రమం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల పూర్వ విద్యార్థి గొర్రెపాటి రాజేష్ తన తండ్రి రామయ్య జ్ఞాపకార్థం 50 మంది విద్యార్థులకు రూ. 5 వేల విలువైన నోటు పుస్తకాలు, పెన్నులను అందించారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్న విద్యార్థులందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారేనని గుర్తు చేశారు. ప్రభుత్వం పేద వర్గాలకు అందిస్తున్న సంక్షేమ, విద్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు దాతల,వ్యక్తుల, సంస్థల సహకారం కూడా చాలా అవసరం అన్నారు. ఈ సందర్భంగా గొర్రెపాటి రాజేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డిపిఎఫ్ వ్యవస్థాపకులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ ( బాండెడ్ లేబర్ )కమిటీ సభ్యులు చింతపల్లి లాజరు, సర్పంచ్ తిరుమల శెట్టి సైదుబాబు, మాజీ సర్పంచ్ రాయపాటి భాస్కరరావు, తోరటి ప్రవీణ్ బాబు, విద్యా కమిటీ చైర్మన్ గొర్రెపాటి అచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, ఏఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేస్తున్నరైతన్న కోసం ప్రోగ్రాం ఒక డ్రామా షో...

- నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి
- తుఫాను లో నష్టపోయిన రైతాంగానికి మా ప్రభుత్వం వచ్చాక నష్టపరిహారం అందిస్తాం
- కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక గుంటూరు రోడ్డులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో పలనాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం రైతుల కోసం కార్యక్రమం పేరుతో పెట్టిన కార్యక్రమం ఒక పెద్ద డ్రామా షో అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతులకు ఏమి చేయని ఈ ప్రభుత్వం రైతన్న కోసం పేరుతో రైతుల ముందుకు వెళ్ళటానికి ప్రయత్నించడం ఆశ్చర్యకరమని ఘోరాతి ఘోరమైన విషయం అని తీవ్రంగా విమర్శించారు. పండించిన ఏ పంటకు ఈ ప్రభుత్వ హయాంలో గిట్టుబాటు ధర లేదని అరటి, మామిడి పంటలను రైతు కొనేనాథుడు లేక రోడ్డు మీద పడేసే పరిస్థితి నెలకొందన్నారు. నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనే నాథుడు లేడని జనవరిలో పలనాడు ప్రాంతంలో పంట చేతికి వస్తే ఇదే పరిస్థితి ఉంటదేమో అని రైతాంగం మధన పడుతుంద న్నారు. గతంలో మొక్కజొన్న పంటకు 2,200 కొనుగోలు ధర లభిస్తే ఈరోజు కేవలం 1600 తో సరిపెట్టుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికలకు ముందు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు కేంద్రంతో పని లేకుండా 20,000 ఇస్తామన్న ఈ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో కేవలం 10000 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంది. 200 కోట్లతో పొగాకు కొనుగోలు చేస్తామన్న ఈ ప్రభుత్వం ఇప్పటికి 100 కోట్ల రూపాయల వరకు కూడా కొనలేదు. పత్తి కొనుగోలు కేంద్రాలు అరకొరకగా ప్రారంభించారు. పల్నాడు ప్రాంతంలో కేవలం చిలకలూరిపేటలో మాత్రమే ప్రారంభించారని ఇంతవరకు నరసరావుపేట మార్కెట్ యార్డ్ లో ప్రారంభించలేదని తక్షణమే నరసరావుపేట మార్కెట్ యార్డ్ లో సీసీ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మొందా తుఫాను లో పల్నాడు జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి 55 ఎకరాల పత్తి పంట నష్టం జరిగిందని అంచనా పంపిస్తే కూటమి ప్రభుత్వం తిరిగి లాం వ్యవసాయ శాస్త్రవేత్తలతో పరిశీలన చేయించి ఒక్క ఎకరా కూడా పంట నష్టం జరగలేదని కేవలం 3000 హెక్టార్లు మాత్రమే నష్టం జరిగిందని చెబుతూ కేవలం 10,000 నష్టపరిహారం అందిస్తామన్నారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో కనీసం ఈ ప్రభుత్వం ఎన్యుమరేషన్ కూడా చేయలేదు. పంట పొలాలకు ఏ అధికారి కూడా వెళ్లిన పాపాన పోలేదని ఘోరంగా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఇప్పుడు రైతన్న కోసం పథకం పేరుతో ఒక డ్రామా షోని క్రియేట్ చేసి రైతుల వద్దకు వెళ్లాలని ప్రయత్నించటం ఘోరమైన విషయమని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఒక డ్రామా. రాజధాని నిర్మాణం పేరుతో ఒక డ్రామా ఆడుతూ ఇప్పుడు రైతన్న కోసం పేరుతో రైతాంగాన్ని మోసం చేసే కార్యక్రమం చేస్తున్నారు. యూరియా ఇప్పటికి కూడా బ్లాక్ మార్కెట్లో 500 పెట్టి రైతు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. పండించిన పంట కొనే నాథుడు లేక పంటను రోడ్డుమీద పారేసే పరిస్థితులు ఈ రాష్ట్రంలో నెలకొన్నాయని ఇప్పటివరకు ఇన్పుట్ సబ్సిడీ లేదని ఈ ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ చేయలేదు. క్రాప్ ఇన్సూరెన్స్ చేయకపోవడం వలన ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చే పరిస్థితి లేదని ముందా తుఫాన్ లో మిర్చి పంట నష్టం జరిగితే ఎక్కడా మిర్చి పంట నష్టం జరగలేదని ఉద్యానవన అధికారులు చెబుతున్నారని కేవలం నాలుగు వేల ఎకరాల పత్తి పంటకు తప్ప మిగతా ఏ పంటకు డ్యామేజ్ కాలేదని ఒక రూపాయి కూడా ఇవ్వలే దన్నారు. రైతన్న కోసం పేరుతో ఒక కంటి తుడుపు కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం నిర్వహిస్తూ రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నిన్న పులివెందులలో అరటి తోటలు పరిశీలించి మా ప్రభుత్వం వచ్చాక న్యాయం చేస్తామన్నారు. రైతులను ఆదుకునేది కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ మరియు ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలియజే శారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధులలో అలసత్వం వహిస్తే చర్యలు



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** వృత్తిరీత్యా అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు వ్యవహరించాలని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించుకోవాలని ఎంపీపీ పిడతల ఝ న్సీసాగర్ పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు మండల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వ్యవసాయ శాఖ ఏవో హరిప్రసాద్ వివరిస్తూ ప్రస్తుతం రబి సాగు ప్రారంభమైందని, ఇందుకు కావల్సిన శనగ, మొక్కజొన్న విత్తనాలు సబ్సిడిపై అందజేయుటకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా బ్లాక్ బర్లీ పొగాకు నిషేదించట మైందని తెలిపారు. ఈ సందర్భంగా సొలస ఎంపీటీసీ మద్దూరి శ్రీనివాసరెడ్డి కలుగజేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా హుదూద్ తుఫాన్ కారణంగా జిల్లాలో పంటనష్టం జరిగిందని, ఇందులో ఎక్కువ వర్షపాతం నమోదు అయిన యడ్లపాడు మండలంలో పంట దెబ్బతిన్నా అధికారుల మాత్రం నామమాత్రంగా నష్ట అంచనాలు వేసారని, అదేవిధంగా మండలంలోని చెంఘీస్కాన్పట, కోట, కొండవీడు గ్రామాలలో పంట నష్టం జరిగినా ఒక్క ఎకరం నమోదు చేయలేదని, ఇది పూర్తిగా అధికారుల వైఫల్యమేనని అగ్రహించారు. దీనిపై విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఎవో వివరణ ఇచ్చారు. దీనిపై ఎంపీసీ కూడా తీవ్రస్థాయిలో స్పందించారు. అదేవిధంగా ఉద్యాన వన శాఖ అధికారులు నష్టపరిహారం అంచనాలు వేయలేదని, ఈ ప్రాంతములో అధిక ఉద్యాన పంటలు దెబ్బతిన్నా వారి సరిగా పట్టించుకోలేదని సభ్యులు అగ్రహం వ్యక్తపరిచారు. అదేవిధంగా గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయంలో అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వటం లేదని, అంతేకాకుండా మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి వచ్చినా అజెండా తెలపటం లేదని, నిధులకు సంబంధించి వివరణలేదని ఇది ఎంతవరకు సమంజసమని సభ్యులు ప్రశ్నించారు. దీనికి ఎంపీడివో హేమలతాదేవి స్పందిస్తూ రానున్న సర్వసభ్య సమావేశాలకు అందరికి ఎజెండా కాపీలను, నిధుల వివరాలతో అందజేస్తామని తెలిపారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులు వారి నివేదికలు వారు నిర్వహించుతున్న కార్యక్రమాలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లింగంగుంట్ల సొసైటీ ప్రకాష్ నగర్‌లో నూతన కార్యాలయం ప్రారంభం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట లింగంగుంట్ల సొసైటీకి ప్రకాష్ నగర్ లో నూతన కార్యాలయం ప్రారంభించారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా సొసైటీ చైర్మన్ కన్యధార రాజు, వైస్ చైర్మన్ షేక్ గుడు బాషాను ఆశీర్వదించారు. సొసైటీ సిబ్బంది రైతులకు నిరంతరంగా త్వరితంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలని, సొసైటీ ద్వారా అందించే సేవలు సమర్థవంతంగా ఉండాలని ఆయన సూచించా రు. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సొసైటీ సేవల కోసం దూరం ప్రయాణించే వారు ఈ నూతన కార్యాలయం ప్రారంభం ద్వారా రైతులకు సొసైటీ సేవలు మరింత సౌలభ్యంగా, సమీపంలోనే అందుబాటులో ఉంటాయి. రైతులకు విస్తృత సౌకర్యాలను అందించి, వారి సమస్యల పరిష్కారానికి మరింత సౌలభ్యం కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం చైర్మన్లు, డైరెక్టర్లు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు.

## మహిళాపై వేధింపుల కేసులో నిందితుని కి శిక్ష



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామానికి చెందిన మహిళపై వేధింపులు, బెదిరింపులు మరియు అసభ్య ప్రవర్తన చేసిన నిందితుడికి న్యాయస్థానం శిక్ష విధించినట్లు ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ వంకాయలపాడు గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా అదే గ్రామానికి చెందిన మహిళపై వేధింపులకు సంబందించి 2020వ సంవత్సరంలో ఫిర్యాదు చేయటం జరిగిందని, అప్పుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టటం జరిగిందన్నారు. అయితే జిల్లా ఎస్పీ బి కృష్ణారావు అదేశాల మేరకు నిర్వహించిన ట్రైల్ మానిటరింగ్, ప్రస్తుత నరసరావుపేట డీఎస్పీ యం హనుమంతరావు పర్యవేక్షణలో రూరల్ సిఐ బి సుబ్బనాయుడు మరియు యడ్లపాడు ఎస్సై టి శివరామకృష్ణ పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో విచారించి సాక్షులను ప్రవేశ పెట్టం జరిగిందన్నారు. ఇందులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యన్ మహేంద్రనాథ్ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని న్యాయపరమైన వాదనలు వినిపించడం వల్ల చిలకలూరిపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థాన న్యాయమూర్తి కె నరేంద్ర రెడ్డి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు మూడు వేల జరిమానా విధించటం జరిగిందన్నారు.

## ఇండస్ట్రియల్ విజిట్ చేసిన 75 త్యాళ్ళూరు హైస్కూల్ విద్యార్థులు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75త్యాళ్ళూరు పిఎంశ్రీ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా పెదకూరపాడులో ఉన్నటువంటి యూనియన్ బ్యాంకును సందర్శించారు. బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన అనేక అంశాలను,వాటి పని తీరును పరిశీలించారు. వివిధ లావాదేవీలకు సంబందించిన పలు విషయాలపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది నగదు లావాదేవీలు ఎలా చేయాలి, బ్యాంకు రుణాలు ఎలా మంజూరు చేస్తారు, సైబర్ సెక్యూరిటీ గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో వొకేషనల్ ఇన్స్ట్రక్టర్లు ఖానిదా, సునీత వ్యాయా మ ఉపాధ్యాయుడు చెన్నకేశవ స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కలకు తాళం వేసిన వైఎస్ఆర్సిపి

- కలను సహకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ
- 123 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాల పంపిణీ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ రెడ్డి భారీ దోపిడీ చేసి, పేదల సొంతయింటి కలల కు తాళం వేసాడని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. గురువారం పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు 123 మంది లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన నూతన గృహాల నిర్మాణానికి మంజూరు నియామక పత్రాల పంపిణి కార్యక్రమములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణం జరగాలని అధికారుల ఆదేశించారు. 2014-19లో సొంతిల్లు కలలు నెరవేర్చేందుకు పట్టణాల్లో1.5గ్రామాలలో 2సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిస్తే దాన్ని సెంటుకే కుందించి పేదల ద్రోహిగా జగన్ రెడ్డి నిలిచిపోయాడని విమర్శించారు.2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైసీపీ ప్రభుత్వ కక్షసాధింపులతో నష్టపోయిన అందరి వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలందరినీ గుర్తించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులను,పార్టీ ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. లబ్ధిదారులను గుర్తించడం,నిర్మాణాలను ప్రారంభించడం, సకాలంలో గృహ నిర్మాణం పూర్తయ్యే లక్ష్యంగా హౌసింగ్ అధికారులు పనిచేయాలి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ కరిముల్లా, పూర్వ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి గణేశ్ యుత్ వితరణ



**తెనాలి మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రంలో పిల్లల సౌకర్యార్థం గణేష్ యూత్ వీరవల్లి మురళి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. స్థానిక 32 వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం సందర్శించి కావలసిన గ్యాస్ స్టవ్, సీలింగ్ ఫ్యాన్, పిల్లలు మంచినీళ్లు త్రాగుటకు గ్లాసులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి కావలసిన కనీస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం చాలా బాధకరమన్నారు. అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం లేకపోవడం పట్ల విచారం వ్యక్తంచేశారు. అంగన్వాడి పిల్లలకు కావాల్సిన కనీస అవసరతలు తీర్చడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కనగాల నాగభూషణం, 32 వార్డు టిడిపి ఇంచార్జ్ గాజులవర్తి సురేష్, పట్టణ మహిళా నాయకురాలు కొమ్ము బాలనాగమ్మ, తంగిరాల మరిదాసు, శశికుమార్, చిలక ప్రసన్న గాజులవర్తి జాషువా, కొక్కిలగడ్డ మనోజ్, గౌరీష్, కృష్ణ, భాను, తదితరులు పాల్గొన్నారు.

## మిరప పంటను పరిశీలించిన ప్రాజెక్ట్ మేనేజర్



పెదకూరపాడు మేజర్ న్యూస్:ప్రకృతి వ్యవసాయంలో సాగవుతున్న మిరప పంటలను పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి గురువారం పరిశీలించారు.ఆమె పెదకూరపాడు లోని రాష్ట్ర అభ్యుదయ రైతు అవార్డు గ్రహీత డి శేషారావు ప్రకృతి వ్యవసాయంలో సాగవుతున్న మిరప పంటను పరిశీలించారు.వాడుతున్న కషాయాలను అడిగి తెలుసుకున్నారు.వాటి ఖర్చులు వివరాలను అడిగారు.ఇప్పటివరకు ఎంత ఖర్చయింది అంశాలు తెలుసుకున్నారు. రసం పీల్చే పురుగుల నుంచి తట్టుకుందని ఆమె తెలిపారు. రసాయన వ్యవసాయం చేసే మిరప పంటను కూడా పరిశీలించారు. మిరప పొలాల్లో అంతర పంటలు వేసుకోవడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు మరియు మిరపకు ఆశించే నల్ల తామర బెడద తట్టుకోవచ్చున్నారు.ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అవలంబించాలని కోరారు. శేషారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగిందని మరియు మంచి ఆరోగ్యంగా ఉన్నామని పీఎంఎస్ చేయడం వల్ల భూమికి మరియు మొక్కకు అధిక పోషకాలు లభించాయని నాతోటి రైతులకు ఈ పద్ధతులు పాటించమని తెలియజేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మధుబాబు,అమూల్య, మహబూబి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టే దిశగా చర్యలు



- బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన
- బాల్య వివాహ్ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేసిన
- పోలీసులు అధికారులు.

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్** :పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రధాన కార్యాలయం నందు బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ (ఎ ఆర్) సత్తి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన పెంపుదల కోసం పోలీసులు అధికారులు సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించి సమాజంలో బాల్య వివాహాలను పూర్తిగా రూపుమాపడానికి అందరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ సత్తిరాజు మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక శిశువు భవిష్యత్తును దెబ్బ తీయడంతో పాటు శారీరక మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయ ని తెలిపారు. ఇటువంటి ఘటనలను అరికట్టేం దుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. జిల్లా పోలీసులు ప్రజలకు ఈ సందేశాన్ని విస్తృతంగా చేరవేసి బాల్య వివాహా లకు పూర్తిగా అరికట్టే దిశగా చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. అదనపు ఎస్పీ సత్తిరాజు హాజరైన అధికారులు మరియు సిబ్బందితో బాల్య వివాహ్ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలను అరికట్టేం దుకు మా కుటుంబం, పరిసరం సమాజంలో జరిగే ప్రతి ప్రయత్నాన్ని నిలువరించడానికి కట్టుబడి ఉన్నట్లు బాలల విద్య రక్షణ భవిష్యత్తు కోసం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి (ఎ ఆర్) సత్తిరాజు తో పాటు డియస్ పి మహాత్మా గాంధీ రెడ్డి , వెల్ఫేర్ గోపీనాథ్, అడ్మిన్ యస్.కృష్ణ, యం టి యువరాజు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ 5న జరిగే మెగాపేటియం



**పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ ఈపూరు, రొంపిచర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ముప్పాళ్ళ, ఎంపీపీ ఎస్ ఆరేపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈపూరు, కేజీబీవీ ఈపూరు ను ఆకస్మికముగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల ఎస్ఏ వన్ బుక్ లెట్ ను, మార్కులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు వారు మాట్లాడుతూ డిసెంబర్ 5న జరిగే మెగాపేటియంకు అందరు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యే విధంగా చూసుకొని దానికి తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని ఆరోజున తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రగతి నివేదికను తెలియజేయాలని, పాఠశాలలో జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం విషయంలో రాజీ పడవద్దని, పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళికను అమలు పరచాలని ఈ విషయంలో ఎటువంటి రాజీ పడవద్దు అని అన్నారు పాఠశాలకు సక్రమంగా హాజరు గాని విద్యార్థులతల్లిదండ్రులతో మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో పలనాడు సీఎం ఓ పద్మారావు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కూటమి పాలనలో రైతుల ముఖాల్లో చిరునవ్వులు



- ◆ఇకుర్రు గ్రామంలో రైతన్న మీకోసం పండగ వాతావరణం నెలకొంది.
- ◆780 మంది రైతులకు అన్నదాత సుఖీభవ నిధి
- ◆ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్** :రైతుల ముఖంలో చిరునవ్వులు నింపేందుకు ఉమ్మడి కూటమి ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తోందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. బుధవారం రాత్రి నరసరావుపేట మండలం ఇక్కురు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి రైతులకు ఇంటింటికీ చేరువ చేయడానికి రైతన్న మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు విస్తృతంగా పాల్గొన్నారు. గ్రామ మహిళలు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు హారతులు పట్టి పూలవర్షం కురిపించారు. రైతులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ఇంటింటికీ తిరిగి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందుబాటులో ఉంచిన సంక్షేమ పథకాల గురించి ప్రతి రైతుకు స్పష్టమైన సమాచారం అందించడం లక్ష్యంగా ఉందని చెప్పారు. ఇక్కురు గ్రామంలో 780 మంది రైతులకు అన్నదాత సుఖీభవ నిధి కింద నిధులు విజయవంతంగా జమ చేయబడ్డాయని ఈ పథకం ద్వారా రైతుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి వారి జీవన ప్రమాణాలు మెరుగుపర చడానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు ప్రతి రైతు వరకు చేరుకోవాలని ఆయన కోరారు. రైతన్న మీకోసం కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాల గురించి రైతులకు అందరికీ సమగ్ర సమాచారం అందించడం ద్వారా పథకాల ప్రయోజనాలు పూర్తిగా అందుకోవ డానికి అవకాశం కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల వివరాలు, వాటి ప్రయోజనాలు, పాత్రలు స్పష్టంగా తెలియకుండా ఉండకుండా చూడడానికి అవకాశం లభించింది. ఇక్కురు గ్రామంలో అన్నదాత సుఖీభవ నిధి కింద 780 మంది రైతులకు నిధులు జమ చేయబడడం జరిగిందన్నారు.



## తన్మయ్ హాస్పిటల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్** :నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డులో ఉన్న తన్మయ్ హాస్పిటల్స్ నూతన ప్రారంభోత్సవం గురువారం వైబవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొనీ హాస్పిటల్ భవనాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజల అందరూ ఈ ఆసుపత్రి ప్రారంభాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తమైంది. తన్మయ్ హాస్పిటల్స్ ద్వారా ప్రజలకు సమీపంలోనే సమర్థవంతమైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావడం ద్వారా వారి సౌకర్యం మరింత మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ నిర్వాహకులైన డాక్టర్లు నర్రా ప్రసాద్ బాబు, నర్రా తన్మయ్ వీరవల్లి స్థానిక ప్రజలు, వైద్యులు పాల్గొన్నారు.

## 30 వరకు కుష్టి వ్యాధి గుర్తింపు సర్వే . సి .హెచ్. ఓ



**మాచవరం ,మేజర్ న్యూస్** :మాచవరం మండలంలో ఈనెల 17 నుండి 30వ తేదీ వరకు కుష్టు వ్యాధిని గుర్తించ కార్యక్రమం ఎల్ సి డి సి లేబర్ సి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ను ప్రతిష్టంగా నిర్వహిస్తున్నట్లు సి. హెచ్.ఓ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు కుష్టి వ్యాధి లక్షణాలు అపోహాల గురించి మారుమూల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈనెల 14 రోజులు పాటు వైద్యానికి సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షించి సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తక్షణమే సత్వర చికిత్స అందిస్తారని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు వ్యక్తికి ప్రాథమిక దశలో గుర్తించి శిక్ష ఇవ్వటం ద్వారా వ్యాధిని అరికట్టి అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని ఆమె అన్నారు. గురువారం మాచవరంలో కుష్టు వ్యాధిపై సర్వేను ఆమె పర్యవేక్షించారు. మండలంలోని ప్రతి గ్రామంలో కుష్టి వ్యాధిపై సర్వే ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట ఏ.ఎన్.ఎం. సిహెచ్ .నరసమ్మ, ఆశా కార్యకర్త సిహెచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఏఎస్ఐ పై దాడి. కుల దూషణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**తాడికొండ మేజర్ న్యూస్ :** తాడికొండకు చెందిన విశ్రాంత ఏఎస్ఐ బాలరాజు పై దాడి చేసి తన రేకుల షెడ్డుకూల్చివేసి కులం పేరుతో దూషించడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పలువురుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తాడికొండ సిఐ కే వాసు తెలియజేశారు. బాలరాజు పోలీస్ డిపార్ట్మెంట్లో 35 సంవత్సరాలు పనిచేసే రిటైర్డ్ అయిన అనంతరం స్థానిక అడ్డ రోడ్డు సెంటర్లో 2016 నుండి మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఎర్రంశెట్టి రవి,అద్దంకి శ్రీ కృష్ణ యాదవ్, ఈడే మురళి కృష్ణ తదితరులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ బాలరాజు రేకుల షెడ్డును కూల్చివేసి, దాడి చేసి కులం పేరు తో దూషించడంతో ఫిర్యాదు చేశారు.

## రౌడీషీటర్లు హద్దుదాటితే కఠిన చర్యలు

**- సీఐ సాంబశివరావు**



**తెనాలి, మేజర్ న్యూస్:** రౌడీషీటర్లు నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తీ టౌన్ సీఐ సాంబశివరావు హెచ్చరించారు. త్రీ టౌన్ పరిధిలోని కొందరు రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. సంబంధం లేని గొడవల్లో కొందరు రౌడీషీటర్లు తలదూరుస్తున్నారని వారిని సహించబోమని స్పష్టం చేశారు. తల్లితండ్రులు, పరిసర ప్రాంత వాసులను కలిసి వారి కార్యకలాపాలపై అరా తీశారు. రౌడీషీటర్లు హద్దుదాటితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. రౌడీషీటర్లు పదేళ్లు సత్ప్రవర్తన కల్గి ఉంటే వారిపై షీటు ఎత్తివేసే అవకాశం ఉందన్నారు. హద్దుదాటితే మరో పదేళ్లు షీట్ కొనసాగుతుందని చెప్పారు. దీంతో పాటు పీడీ యాక్ట్ వంటి కేసులు నమోదు చేస్తామని చెప్పారు. తల్లితండ్రులు వారి ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని హెచ్చరించారు. తొలుత ఆయన చెంచుపేట ప్రాంతంలో రోడ్డు వెంట ఆక్రమణలను పరిశీలించారు. ట్రాఫిక్ కు తరచు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులతో కలిసి ఆక్రమణల తొలగింపు ప్రక్రియ చేపడతామని ఆయన చెప్పారు. ఆయన వెంట ఎస్ఐ ప్రకాశరావు, సిబ్బంది ఉన్నారు.

## యన్ ఇ సి కళాశాలలో ఐ క్యూఎ సి, యం బి ఎ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నేను సైతం కార్యక్రమం విజయవంతం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఐ క్యూఎ సి మరియు యం బి ఎ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నేను సైతం కార్యక్రమం విజయవంతం గా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాప కులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మైండ్ విజన్ వేణు గోపాల్ మరియు డాక్టర్ కృష్ణయ్య విద్యార్థులను ఉద్దేశించి విలువైన సందేశాలు అందించారు. మైండ్ విజన్ వేణు గోపాల్ మాట్లాడుతూ విద్య అంటే కేవలం డిగ్రీ కాదు నడవడిక కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్యా నించారు. విద్యార్థులు జ్ఞానాన్ని పంచుకోవాలని భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, మొబైల్ ఫోన్ల దుర్వినియోగం నుండి దూరంగా ఉండాలని, సృజనాత్మక తను పెంపొందించుకోవాలని సూచించారు. తల్లి దండ్రుల త్యాగాలను గౌరవిస్తూ మంచి నడవడికతో ముందుకు సాగాలని హితవు పలికారు. డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ప్రతి యువకుడు స్వయంగా ముందుకు రావాలని, వ్యక్తిగత బాధ్యతతో పని చేస్తే నేరాల నిర్మూలన మరియు సామాజిక సమైక్యత సాధ్యమవుతా యని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్



డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థు ల చేతుల్లో ఉందని అందువల్ల ప్రతి విద్యార్థి బాధ్య తాయుతమైన ప్రవర్తనను అలవరుచుకోవాలని సూచించారు. అతిథులైన మైండ్ విజన్ వేణు గోపాల్ కి మరియు డాక్టర్ కృష్ణయ్య కి కళాశాల తరపున ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ చక్రవర్తి, సెక్రటరీ ఎం. రమేష్ బాబు అలాగే ఐ క్యూఎ సి, యం బి ఎ విభాగాధిపతి డాక్టర్ వై. అంకిరెడ్డి అభినందించారు.

## రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో స్కూల్ బస్సుల యాజమానులు, డ్రైవర్ల కు అవగాహన సదస్సు



స్కూల్ బస్సు డ్రైవర్లకు సూచనలు చేస్తున్న డిటిఓ, డీఎస్పీ, అధికారులు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో ఇటీవల జరుగుతున్న బస్సు ప్రమాదాల నేపథ్యంలో రవాణా, పోలీసు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం దాచేపల్లి నగర పంచాయతీ లోని నడికుడి మార్కెట్ యార్డు ఆవరణలో స్కూల్ బస్సుల ఫిట్ నెస్, ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించి డ్రైవర్లు, యాజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మాచర్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.వి శేషిరెడ్డి తెలిపారు.పల్నాడు జిల్లా రవాణా శాఖ అధికారి, నర్సారావుపేట, గురజాల డిఎస్పీ లు స్కూల్ బస్సు డ్రైవర్లు, యాజమానులకు వాహనాల ఫిట్ నెస్, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించడం, డ్రైవింగ్ లైసెన్స్ లు కల్గిఉండటం పై పలు సూచనలతో పాటు హెచ్చరికలు జారీ చేసినట్లు శేషిరెడ్డి తెలిపారు. అదేవిదంగా బస్సుల్లో ఫైరింగ్ ఎగ్జిట్ పరికరాలు విధిగా ఉంచాలని, ఎమర్జెన్సీ డోర్స్ సక్రమంగా పనిచేసేవిధంగా ఉంచాలని, బస్సుల ఫిట్ నెస్ సర్టిఫికెట్లు పక్కాగా ఉండాలని తదితర ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని యాజమానులు, డ్రైవర్ల ను హెచ్చరించారు.మండలం లోని అన్ని పాఠశాలల బస్సులను ఈ సందర్భంగా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఏంవిఐ శేషిరెడ్డి తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం లో పల్నాడు జిల్లా డిటిఓ సంజీవ్ కుమార్, గురజాల డిఎస్పీ జగదీష్, దాచేపల్లి సిఐ భాస్కరరావు, పలువురు ఎస్ ఐ లు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా స్కూల్ బస్సుల కండీషన్ల తనిఖీలు

### – విక్రం, యస్ యఫ్ ఐ దాచేపల్లి మండల కార్యదర్శి

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఎన్ని బస్సుల తనిఖీ చేశారో.. ఎన్ని బస్సులను అన్ ఫిట్ గా నిర్ధారించారో అధికారులు బహిర్గతం చేయాలని దాచేపల్లి మండల కార్యదర్శి ఎస్ ఎఫ్ ఐ విక్రం అధికారులను డిమాండ్ చేశారు.గురువారం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికుడి మార్కెట్ యార్డు ఆవరణలో రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో జరిగిన స్కూల్ బస్సుల తనిఖీలు, అవగాహన కార్యక్రమం పై విక్రం మాట్లాడారు. పగిలిన అద్దాలు, ఒపెన్ కాని ఎమర్జెన్సీ డోర్లు, లైఫ్ టైం అయిపోయిన బస్సులు ఇలా ఎన్నో ఉండగా వాటిపై చర్యలు తీసుకోకుండా తనిఖీ కార్యక్రమం మొక్కుబడిగా, తూతూ మంత్రంగా జరిగినట్టు కనిపిస్తుందని విక్రం ధ్వజమెత్తారు. అధికారులు



బస్సులు ఎక్కి బస్సులలో అద్దాలు పగిలినా, ఎమర్జెన్సీ డోర్లు ఒపెన్ కాకున్నా నామమాత్రంగా తనిఖీలు చేసి పంపినట్టుగా కనిపిస్తుందన్నారు. ఈరోజు నిర్వహించిన తనిఖీలలో ఎన్ని బస్సులపై కేసులు నమోదు చేశారో చెప్పాలన్నారు. ప్రభుత్వం పాఠశాల బస్సులను చిత్తశుద్ధితో తనిఖీలు చేసి నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని యస్ యఫ్ ఐ డిమాండ్ చేస్తుందని విక్రం తెలిపారు.

## కామదేను గ్రీన్ సిటీ శంకుస్థాపన చేసినా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామ సమీపాన పూరా భాస్కరరావు మరియు వారు భాగస్తులచే కామధేను గ్రీన్ సిటీ నూతన వెంచర్లో అపార్ట్మెంట్స్ కొరకు భూమి పూజమరియు భగవద్గీత పారాయణం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో నిర్వహించబడినవి. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నరసరావుపేటకు సమీపంలో అన్ని వసతులతో ఏర్పాటు కాపాడుతున్న ఓపెన్ ప్లాట్స్, విల్లాస్ మరియు అపార్ట్మెంట్స్ కొరకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించబడుతున్న వాటిని ప్రజలు ఆదరించాలని కోరారు. పూరా భాస్కర రావు మాట్లాడుతూ నాణ్యమైన కట్టుబడి తో అన్ని అనుమతులతో, అతి తక్కువ ధరలలో, డబుల్ బెడ్ రూమ్ 50, త్రిబుల్ బెడ్ రూమ్10 నిర్మించబడతాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూమి పూజ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కపిలవాయి విజయ్ కుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తా, గట్టుపల్లి సత్యనారాయణ, రంగిశెట్టి రామకృష్ణ, సయ్యద్ జిలాని, అత్తులూరి సుబ్బు, మిట్టపల్లి రమేష్, కంజుల రామకోటిరెడ్డి, మండవ బ్రదర్స్, వనమా శివ, చేగు వెంకటేశ్వరరావు, బత్తుల మురళి, కేపీ రంగారావు,బొలిశెట్టి రామ మోహన్ రావు, అయినవోలు సాంబశివరావు, తడికమల్ల హనుమంతరావు, బయ్యన చలపతిరావు, ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కామదేను క్లబ్ అధ్యక్షురాలు పూరా లక్ష్మీ సుజాత ఆధ్వర్యంలో 200 మంది మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే వేగంగా పూర్తి చేయాలి

### – కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ సచివాలయాల వారీగా జరుగుతున్నసమగ్ర సర్వేకి వేగంగా పూర్తి చేయాలని, నోడల్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం స్థానిక ఆకులవారితోటలోని 83,84 వార్డ్ సచివాలయాలను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, సర్వే ఆన్ లైన్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పరిధిలో సమగ్ర సర్వే ఖచ్చితమైన వివరాలతో అప్ లోడ్ చేయాలన్నారు. ప్రతి కార్యదర్శి తమకు కేటాయించిన క్లస్టర్ లో ప్రజలకు సర్వే అంశంపై వివరించి, నిర్దేశిత ఫార్మేట్ లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యదర్శులు ఐడి కార్డ్ లను తప్పనిసరిగా ధరించాలన్నారు. సర్వే పర్యవేక్షణకు విభాగాధిపతులు, సీనియర్ అధికారులను కేటాయించామని, తాము కూడా క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. వివరాలు ఆన్ లైన్ చేయడంలో సాంకేతిక సమస్యలు ఎదురైతే పిఎంయు టీంతో సంప్రదించాలని తెలిపారు. నగర ప్రజలు తమ ఇంటి వద్ద నుండే పురపాలక సేవలు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పురమిత్ర, మన మిత్ర యాప్ లను కూడ డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సచివాలయ భవన సమస్యలను కార్యదర్శులు, నోడల్ అధికారి వివరించగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యటనలో నోడల్ అధికారి పోలేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగ్గాపురం లో రైతు శిక్షణా కార్యక్రమం



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** గ్రామీణ అవగాహన కృషి అనుభవ పథకం లో భాగంగా మండల పరిధి లోని జగ్గాపురం గ్రామం లో వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థినులు నిర్వహించిన రబి లో రైతులు వేస్తున్న శనగ మరియు మొక్కజొన్న పై ఏర్పాటు చేసిన రైతు శిక్షణ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ మరియు ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ)డాక్టర్ పి వి.సత్య గోపాల్ పాల్గొని రైతులు ఆచరించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన శుద్ధి చేయడం ద్వారా పురుగులు తెగుళ్లను దాదాపు 25 నుంచి 30 రోజుల వరకు పంటను కాపాడ కోవచ్చన్నారు. మొక్కజొన్నలు కత్తెర పురుగు నివారణ ఎగరానికి నాలుగు లింగాకర్షణ బుట్టలు పెట్టడం వలన పురుగు ఉధ్రుతని గమనిస్తూ నివారణలో భాగంగా ప్రారంభంలో వేప నూనె వాడుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో పంటను కాపాడుకోవచ్చు అన్నారు.శనగలో ముందు కార్బండ జిమ్ 2.5 ఒక కిలో విత్తనానికి చొప్పున కలిపి విచ్చల శుద్ధి చేసి ఆ తర్వాత ట్రైకో డెర్మా పొడి 10 గ్రాములు ఒక కిలో ఇత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసినట్లయితే ఎండు తెగులును సమర్థవంతంగా నివారించు కోవచ్చునన్నారు. సకాలంలో కలుపు నివారించటం వల్ల దిగుబడి పెంచుకోవచ్చు అన్నారు శనగలు నీటి యజమానియంలో భాగంగా 30-35 రోజులకు ఒకసారి అలాగే 60-65 రోజుల అప్పుడు ఒకసారి తడి ఇవ్వడం వలన 2-3 క్రికంటాలకు దిగుబడి పెరుగుతుందన్నారు శనగలో ఎకరానికి 18 కిలోలు యూరియా 25 కేజీల సూపర్ ఫాస్ఫేట్ చివరి దుక్కి లో వేసుకోవాలన్నారు శనగపచ్చ పురుగు నివారణలో భాగంగా లింగాకర్షణ బుట్టలు వాడుకున్నట్లయితే మంచి ఫలితం ఉందన్నారు. ఆకుమాడూ తెగులు తుప్పు తెగులు నివారణకు ప్రొపికోనా జోల్ అనే మందును ఎకరానికి 200 మిల్లీ చొప్పున సెనగపై కలిపి వాడుకోవాలన్నారు. విద్యార్థులు ఈ సందర్భంగా వారు తయారుచేసి వివిధ పోస్టర్లను రైతులకు చూపించి వివరించారు.విద్యార్థినిలు కీర్తి శ్రీనిధి, జోషిత, శ్రేయ, అనగాని బేబీ, విజయలక్ష్మి,గాయత్రి, జ్యోష్న,ఉత్సాహంగా పాల్గొని రైతు సందేహాలను శాస్త్రవేత్తలని నివృత్తి చేయడంలో తోడ్పడ్డారు ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు పోపూరి శివరామకృష్ణ తో పాటు దాదాపు 50 మంది రైతులు పాల్గొని ఎరువులు పురుగులు తెగుళ్ళ కలుపు యాజమాన్యంపై ఎన్నో సంధ్య హాలు అడిగి తెలుసుకుని సంక్షిప్త వ్యక్తం చేశారు.

## ఆలకుంట ఆదెమ్మ మృతదేహానికి నివాళులర్పించిన "దరువూరి"



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని 22వ వార్డు నందు మృతి చెందిన ఆలకుంట ఆదెమ్మ మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న పార్టీ నాయకులు డివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దరూరి నాగేశ్వరరావు ఆదెమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు పార్టీ అండగా ఉంటుందని వివరించారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా, జానీ బాబు, వార్డు ప్రెసిడెంట్ మల్లాల నరసయ్య, వార్డు సెక్రటరీ పులిపాటి సైదయ్య, బూత్ కన్వీనర్ గోపు శీను, ఆకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్ ను ప్రారంభించిన

### – శాసనసభ్యులు కన్నా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణం పాత బస్టాండ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ప్రెసిషన్ ఎమ్మారై స్కానింగ్ సెంటర్ ను నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, పూర్వ మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, సెంటర్ నిర్వాహకులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



**వినుకొండ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యొక్క ఆదేశానుసారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 సందర్భంగా పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి ఎయిడ్స్, హాండ్స్ ఆఫ్ కంపాషన్ వారి ఆధ్వర్యంలో వినుకొండ మరియు శావల్యాపురంలోని పీహెచ్సీలలో హెచ్ఐవి ఎయిడ్స్ 2017 చట్టంపై వైద్య

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

## ఎస్ ఐ ఎస్ .వెంకట రవి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుగ్గిరాల ఎస్ ఐ ఎస్. వెంకట రవి స్పష్టం చేశారు .బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల రోడ్డుపై వెళ్లే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ,మద్యం సేవించిన తర్వాత డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని ఎస్ఐ తెలిపారు .మండల పరిధిలోని గ్రామాల్లో అసాంఘిక అసాంఘిక కార్యకలాపాలు సమాజంలో అశాంతి వాతావరణానికి దారి తీస్తాయని, ప్రజాశాంతికి విఘాగం కలిగించే వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని తమ గ్రామాల్లో అనుమానస్పద వ్యక్తులు ఉన్నట్లయితే పోలీసులకు తెలియజేయాలని. ఎస్ ఐ .ఎస్. వెంకట్ రవి కోరారు..

# సర్వే నెంబరు 774 లోని భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి



## -రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు వినతి

**మంగళగిరి, మేజర్ న్యూస్:**గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరు శివారు యర్రబాలెంలోని సర్వే నెంబరు 774 లోని భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు అసైన్డ్ భూ బాధితులు విన్నవించారు. మంగళగిరి నియోజకవర్గ పర్యటనలో భాగంగా గురువారం నగరంలోని గ్రంథాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి లోకేష్ ను పలువురు అసైన్డ్ భూ బాధితులు కలిసి వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 774 లోని నివేసిన స్థలాలను 1982వ సంవత్సరంలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేయించుకుని నివాస గృహాలను నిర్మించుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 2007 లో ఆనాటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో సదరు భూములను నిషేధిత భూములుగా ప్రకటించారని తెలిపారు. వాస్తవానికి ఈ భూములు 1873 వ సంవత్సరములోని సర్వే సెటిల్మెంట్ రిజిస్టర్ లో గరప చేనుగా, 1912 సంవత్సరంలో శిస్తు కట్టిన బంజర భూమిగా నమోదై ఉందన్నారు. ఇక 1925 సంవత్సరంలో ఈ సర్వే నెంబరును సబ్ డివిజన్లుగా విభజించారన్నారు. 1923వ సంవత్సరంలో 10 సంవత్సరాల కండిషన్ తో పేదలకు 36 పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 1936వ సంవత్సరం నుంచి 1952వ సంవత్సరం వరకు వ్యవసాయ భూములుగా కొనుగోలు రిజిస్టర్ దస్తావేజులు పొందిన పిమ్మట 1981 వ సంవత్సరం నుంచి అప్పటి గ్రామ పంచాయతీల ఆమోదంతో ప్లానులు పొంది నివేశ స్థలాలుగా ఏర్పడినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 1954వ సంవత్సరానికి ముందు అసైన్ చేసిన భూములను నిషేధిత భూముల జాబితా నుండి తొలగించుటకు జీవో నెంబర్ 575/2018 ద్వారా అవకాశం కల్పించినందున జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అయితే సర్వే నెంబర్ 774 లోని భూమి తమ పరిధిలో లేదని, సీఆర్డీఏ వారికి 2018 సంవత్సరంలో బదలాయింపు చేసినట్లుగా తెలిపారు. సి ఆర్ డి ఏ మాస్టర్ ప్లాన్ లో సర్వేనెంబర్ 774 లో భూములు ఆర్ ఒన్ (%=%-1) జూన్లో నమోదు అయినందున సదరు భూమిని నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని అసైన్డ్ బాధితులు మంత్రి లోకేష్ ను కోరారు. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# రైతును రాజుని చేసేందుకే చంద్రబాబు, పంచసూత్ర పథకాలు...





**యడ్లపాడు,మేజర్న్యూస్:** రైతును రాజుగా మార్చాలన్న సత్సంకల్పంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయరంగంలో నూతన విధానాల అమలు చేసేలా పంచ సూత్రపథకాలనుప్రవేశపెట్టి రైతుల్ని ప్రోత్సహిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మండలపరిధిలోని దింతెనపాడులో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, వ్యవసాయాధికారులు, సిబ్బందితో కలిసి రైతుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన పంచసూత్రాలపై రైతలకు అవగాహన కల్పించిన అనంతరం గ్రామంలో రూ.32 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవనం పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. తిమ్మాపురం గ్రామానికి నాలుగు లిఫ్టులు ఉన్నాయని, దింతెనపాడు లిఫ్టులకు సంబంధించిన మోటార్లు మార్చాల్సి ఉందని, రైతులు నూతన సాగువిధానాలతో లాభాలు పొందాలన్న సదుద్దేశంతోనే చంద్రబాబు పంచసూత్రాలను ప్రవేశపెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. తెలిసి..తెలిసీ నష్టం వచ్చే పంటలనే సాగుచేయడం రైతులు మానుకోవాలని, ఎప్పుడో ఒక ఏడాది వచ్చే లాభాలను దృష్టిలో పెట్టుకోవడం మంచి విధానం కాదన్నారు. ఏ పంటలు పండిస్తే, ,రైతులకు మంచి ధర లభిస్తుందో, అలాంటి వాటి సాగుపై రైతుల్ని మళ్లించాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచనని ప్రత్తిపాటి చెప్పారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి, పండించిన ఉత్పత్తుల్ని మార్కెట్ చేసుకోవడానికి వీలైన ఫుడ్ ప్రాసెసింగ్ వంటి సరికొత్త విధానాలపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. కూరగాయలు పండించి మనకు అందుబాటులో ఉండే కళాశాలలు, ఇతర సంస్థలకు సరఫరా చేయడంపై రైతులు ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు.లిశాశ్వత అధికారంతోనే అందరికీ న్యాయంలిప్రజలకు మేలుచేసే రాజకీయాలు చేసినప్పుడే సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉంటామనే వాస్తవాన్ని కూటమి శ్రేణులు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ల కష్టాన్ని గమనించి గ్రామస్థాయిలో పార్టీల శ్రేణులు ఐకమత్యంతో అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పడ్డాక దక్కిన అధికారంతో అందరికీ ఒకేసారి మేలు జరగాలంటే సాధ్యం కాదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. శాశ్వత అధికారంతోనే అట్టడుగు వారికి కూడా న్యాయం జరుగు తుందన్నారు. ఏడాదిన్నిరలోనే నాయకుల మధ్య అభిప్రాయబేధాలు రావడం సరైన పద్ధతి కాదన్న ప్రత్తిపాటి.. ప్రతి ఒక్కరూ సానుకూల వైఖరితో ఉండాలని, తమకు పనులు అవడం లేదన్న వ్యక్తుల అసంతృప్తి, వ్యవస్థలకు నష్టం చేకూర్చేలా ఉండకూడదని సూచించారు. దింతెనపాడు,తిమ్మాపురం గ్రామాలకు చెందిన ఎంతోమంది చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణల వద్ద పనిచేస్తున్నారని, వారందరి సహకారంతో, ఇంకా ఉన్నతస్థానాల్లోఉన్న పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ వంటి వారి చేయూతతో గ్రామాల్ని బాగా అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. తెలుగుదేశానికి మెజారిటీ వచ్చే గ్రామం...తన సొంత గ్రామమైన దింతెనపాడు అభివృద్ధికి కుప్పం మున్సిపల్ కమిషనర్ గా ఉన్న శ్రీనివాసరావు చొరవచూపాలని, ముఖ్యమంత్రితో మాట్లాడి గ్రామపురోగతికి మరింత సహకారం అందించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, పోపూరి వెంకయ్య, మాణిక్యారావు, ఆతోట శ్రీను, చౌదరి, చంద్రకళ, పంచాయతీ రాజ్ డిఇ బాలకుమార్, ఎంపీడీవో హేమలత, అగ్రికల్చర్ ఏవో, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 3న తూర్పు నియోజకవర్గంలో జాబ్ మేళా



## యువత సద్వినియోగం చేసుకోవాలి

## జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**తూర్పు నియోజకవర్గంలో డిసెంబర్ మూడో తేదీన నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్ ను గురువారం స్థానిక గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆవిష్కరించారు. ఆవిష్కరణలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగ యువత కలలు సాకారం అవుతున్నాయని తెలిపారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. విశాఖ వేదికగా జరిగిన సీఐఐ సమ్మిట్ లో 13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. తద్వారా 13 లక్షల ఉద్యోగాలు సృష్టించబోతున్నామని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో స్కిల్ కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గుంటూరులోని పొన్నూరు రోడ్డులో నిర్వహించబోయే జాబ్ మేళా సువర్ణావకాశమని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా 900 ఉద్యోగాలకు ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయని వెల్లడించారు. సుమారు రూ.10 వేలు నుంచి రూ.30 వేల వరకు వేతనం కలిగిన ఉద్యోగాలను ఆయా కంపెనీలు ఆఫర్ చేయబోతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజనరీతో పని చేస్తోందని, ఈ క్రమంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16500పైగా ఉద్యోగాలను కల్పించామని తెలిపారు. ప్రభుత్వంతోపాటు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తున్నామని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు యువత ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు .


# మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగేలా వ్యవసాయ రెవిన్యూ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్లు, పౌర సరఫరా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ జిల్లాలో వరి కోతలు పూర్తిస్థాయిలో ప్రారంభమైనందున రైతులకు ఇబ్బంది లేకుండా మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం రానున్న వారం రోజుల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు సరిపడా గన్నీ బ్యాగులు, వాహనాలను పౌర సరఫరాల అధికారులను సమన్వయం చేసుకుంటూ తహసిల్దార్లు అందుబాటులో ఉంచాలన్నారు. దళారులకు మద్దతు ధరకు కంటే తక్కువగా ధాన్యం అమ్మకాలు జరగకుండా క్షేత్రస్థాయిలో వ్యవసాయ సహాయకులతో నిరంతరం జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు.

# మాచవరంలో జెండర్ మీటింగ్ ర్యాలీ.

## జిల్లా సమైక్య అధ్యక్షురాలు రజిని కుమారి



**మాచవరం, మేజర్ న్యూస్:**మాచవరం మండలంలో లింగ వివక్షత పై జెండర్(కుటుంబ న్యాయ సలహా కేంద్రం)ఆఫీస్ వద్ద మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జెండర్ ప్రతిజ్ఞ, జండర్ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు జిల్లా సమైక్యప్రెసిడెంట్ కే.రజిని కుమారి , ఏపిఎం.కే బాల స్వామి , పోలీస్ శాఖ సిబ్బంది, సీసీలు కే నాగరాజు , ఎస్ కే. యం సుభాని, ఎల్ సి చంద్రయ్య వివో ఏలు, ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యరపతినేని చొరవతో మండలానికి అధిక గ్రాంట్లు



- గ్రామాలు వైతే ఉన్నత అధికారులకు చెప్తాం.
- ఇన్చార్జి ఎంపీపీ లక్ష్మయ్య

**మాచవరం, మేజర్ న్యూస్ :**గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చొరవతో మండలానికి అధిక గ్రాంట్లు వస్తున్నాయని ఇన్చార్జి ఎంపీపీ చల్ల గుండ్ల లక్ష్మయ్య అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు గురువారం మాచవరం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు ముందుగా ఇటీవల మృతి చెందిన ఎంపీపీ దారం అంబులమ్మ కు ఆత్మ శాంతించాలని అధికారులు సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం ఇంచార్జ్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. మాచవరంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని ఎంపిటీసీ గురవయ్య సమావేశం దృష్టికి తీసుకువచ్చారు దీనిపై పంచాయతీ అధికారులు స్పందించాలని సూచించారు అలాగే ఉపాధి హామీ పథకంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రెవిన్యూ లో వస్తున్న ప్రతి ఒక్క సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఎంపీడీవో విష్ణు చిరంజీవి మాట్లాడుతూ జనరల్ బాడీ సమావేశానికి హాజరుగాని అధికారులపై ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేస్తామని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరావు మాట్లాడుతూ పంచాయతీ నిధులను మండలంలో ఉపయోగించి అభివృద్ధి పనులు చేయటం జరుగుతుందన్నారు. ఆర్డబ్ల్యూస్ ఏ ఈ సురేష్ మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూడడం జరుగుతుందన్నారు. బీసీ గర్ల్స్ హాస్టల్లో త్రాగునీటి సమస్య ఉందని , ఏ ఈ దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. జాబ్ కార్డు ఉన్నా లేకపోయినా హౌసింగ్ లోన్ అప్లికేషన్ తీసుకోవాలని ఎంపీడీవో విష్ణు చిరంజీవి హార్టికల్చర్ పిడుగురాళ్ల అధికారిని అంజలి భాయ్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటలు వ్యవసాయ శాఖ ద్వారా ఎక్కువ సబ్సిడీ వస్తుందని, ఆయన ఫామ్ మొక్కలు ఫ్రీగా ఇస్తారని, నాలుగు సంవత్సరాల వరకు సంవత్సరానికి 21000 చొప్పున ప్రభుత్వం అందించడం జరుగుతుంది ఆమె తెలిపారు.ఎంఇఓ 2 శ్రీధర్ మాట్లాడుతూ 3నెలల నుండి సన్న బియ్యం ఇవ్వటం జరుగుతుందన్నారు మాచవరం సర్పంచి రాగిడి నరేష్ మాట్లాడుతూ మాచవరం అంబెడ్కర్ కాలనీలో గతంలో ఉన్న( లైబ్రరీ) కమ్యూనిటీ హాల్, శిథిల స్థానం ఉందని నూతన కమిటీ హాల్ (లైబ్రరీ) నిర్మాణ చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జి యడ్లపల్లి రామారావు,ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి, ఏవో ఎం ఎల్ వి ప్రసాద్, ఏ పివో కోటిరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ జానీ,ఎంపీటీసీలు సర్పంచులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు మానసికంగా దృఢంగా ఉండాలి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ విజయ్ కుమార్




**సత్తెనపల్లి ,మేజర్ న్యూస్ :** యుక్త వయసులో ఉన్న ఆడపిల్లలు నైతికంగా ఆధ్యాత్మికంగా భావోద్వేకంగా మానసికంగా దృఢంగా ఉండాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ విజయ్ కుమార్ అన్నారు. గురువారం హెల్ప్ ఫౌండేషన్ (సత్తెనపల్లి) వారి ఆధ్వర్యంలో వేదా కాలేజీ జివిఎన్ఎమ్ /పారా మెడికల్ విద్యార్థినిలకు బాలికలు మహిళలు తెలుసుకోవాల్సిన హక్కులు చట్టాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో ముందుగా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రంగంలో స్త్రీలు అగ్రస్థానంలో సేవలందిస్తున్నారని, అయినప్పటికీ వారిపై వివక్షత, హింస,అఘాయిత్యాలు లాంటి హింసాత్మక చర్యలు జరగటం చాలా బాధాకరమన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు రక్షణకు అనేక కఠిన చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఈ చట్టాలు, హక్కులు మహిళలు, బాలికలు తెలుసుకున్నప్పుడు ధైర్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఆడపిల్లలు మహిళలు తమ వ్యక్తిగత విషయాలను డిజిటల్ మీడియాలో భద్రంగా పొందుపరచుకోవాలన్నారు. ఇతరులకు చేరవేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, కళాశాల ప్రిన్సిపల్ మాలతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల, టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్,కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు. .



## హిందూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేయండి



- ఐలాండ్ లను సుందరీకరించండి
- అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి
- నగర కమిషనర్ కు విన్నవించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**హిందూ శ్మశాన వాటికల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులును గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. గురువారం నగర కమిషనర్ ఛాంబర్లో ఆయనను కలిసిన ఎమ్మెల్యే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై చర్చించారు. పాత గుంటూరు, డీసీ నగర్ ప్రాంతాల్లో హిందూ శ్మశాన వాటికల్లో సరైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. వీటికి వెంటనే అనుమతులిచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరారు. దీంతోపాటు బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ ఐలాండ్ , నాజ్ సెంటర్, హిందూ కాలేజీ వద్ద ఐలాండ్ లను సుందరీకరించాలని కోరారు. వీటి అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కనిపిస్తోందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే వారిని తొలగించి కొత్త వారికి అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు శ్రీకారం చుట్టిందని, వీటిని అధికారులు సమన్వయంతో పూర్తి చేసేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## రేణుకా రాజుకు అభినందనల వెల్లువ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ గుంటూరు నగర ఉపాధ్యక్షులు చింత రేణుకారాజు (బుడంపాడు రాజు)కు అభినందనల వెల్లువ పరంపర కొనసాగుతోంది. ప్రతిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నుంచి ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గా రేణుకారాజు ఇటీవల నియమితులైనారు. ఈ సందర్భంగా గురువారం ఆయన జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలో పలువురు నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంఎల్సీ పి.హరిప్రసాద్, పోలీసు హౌసింగ్ అకాడమీ చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాసరావు(కె కె ), జనసేనపార్టీ కోశాధికారి ఏ.వి. రత్నం, రాజకీయ కార్యదర్శి చక్రవర్తి, ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ తోట సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని రేణుక రాజు కు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు, నగర జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి ఉదయ్, 48వవార్డు అధ్యక్షులు అంబటి శివకుమార్, జనసేనపార్టీ నాయకులు సూరి శెట్టి ప్రతాప్ పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీ ద్వారా భవిష్యత్తు తరాలకు నాయకుల తయారు కత్తెర సురేష్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**విద్యార్థులతో ప్రభుత్వ నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు అవసరమైన నాయకులు తయారవుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర విద్యఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఎన్నో విషయాలను తెలియజేసింది అన్నారు. అసెంబ్లీ కార్యక్రమాలలో అధికార ప్రతిపక్ష పాత్రను వివరించి వాటిని కళ్ళకు కట్టినట్లు చూపించిన విధానం అద్భుతంగా ఉందన్నారు .విద్యార్థులు కూడా తమ పాత్రను చక్కగా పోషించారని ప్రశంసించారు. మంచి ప్రభుత్వం ఉంటే అందరికీ అవగాహన కలిగించే కార్యక్రమాలు జరుగుతాయి అనటంలో మాక్ అసెంబ్లీ నిర్వహణ ఒక ఉదాహరణ అని చెప్పారు. ఇటీవల ప్రభుత్వ విద్యార్థులను విమానంలో తీసుకెళ్లి ఢిల్లీలో వివిధ కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని పేద విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులతో సమానంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మాక్ అసెంబ్లీలో రాజ్యాంగ విలువలు ,ప్రాథమిక హక్కులు తెలుసుకునే విధంగా అవగాహన కల్పించారని చెప్పారు. పారదర్శక పాలనకు ఈ కార్యక్రమం నిదర్శనమని సురేష్ కుమార్ పేర్కొన్నారు.